# జనవాహిని



8లో

**ఏడేళ్ల జర్నీలో అన్నీ విజయాలే**

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -73 బుధవారం 3-1-2024 పేజీలు -4. వెల రూ.2/-

## ఎన్టీఆర్ నినాదంతో మరోమారు ప్రజల్లోకి



- రా కదలిరా..పిలుపుతో టిడిపి జనసభలు
- జగన్ అక్రమాలను ఎండగట్టేలా సభలు
- జనసేన, టిడిపి ఉమ్మడిగా సభల నిర్వహణ
- కొత్త లోగో విడుదల చేసిన పార్టీ నేత
- పార్టీ అధ్యక్షుడు అచ్చన్నాయుడు వెల్లడి

వివరాలు 2లో

## ప్రజలకు చేరువగా కాంగ్రెస్ ప్రభుత్వం


**సమస్యల పరిష్కారం కోసం ప్రజాపాలన- ఖమ్మం పర్యటనలో మంత్రి పొంగులేటి**



2లో

## పార్లమెట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లను ఓడించాలి

- ఆ రెండు పార్టీలకు తెలంగాణపై ప్రేమలేదు
- ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ వెనకడుగు
- దుబ్బాక కృతజ్ఞతా సభలో మాజీమంత్రి హరీష్ రావు



2లో

## కాంగ్రెస్ పార్టీలో విలీనం కానున్న షర్మిల పార్టీ

**పార్టీ అగ్రనేతలతో 4న సమావేశం కానున్న షర్మిల**

**వారి సమక్షంలో ప్రకటన చేయనున్నట్లు సమాచారం**

**వైఎస్సాఆర్‌టిపి సమావేశంలో నేతలకు స్పష్టత**

**నేటి సాయంత్రం ఢిల్లీ వెల్లనున్నట్లు వెల్లడి**




హైదరాబాద్,జనవరి2 జనవాహిని

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. గత కొన్ని రోజులుగా వైఎస్ షర్మిల పార్టీ విలీనానికి సంబంధించి వస్తున్న వార్తలపై మంగళవారం ఒక స్పష్టత వచ్చింది. తాజాగా హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో జరిగిన వైఎస్ఆర్‌టీపీ భేటీలో వైఎస్ షర్మిల కీలక ప్రకటన చేశారు. తమ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తున్న షర్మిల పార్టీ నేతలకు స్పష్టం చేశారు. లోటస్ పాండ్ లో జరిగిన సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల ఒకటి రెండు రోజుల్లో అన్ని విషయాలు చెబుతానన్నారు. ఇక ఏపి పీసీసీ అధ్యక్ష పదవి ఇస్తామని అడిగారని దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. ఏఐసిసి జనరల్ సెక్రటరీ పదవి హామీ ఇచ్చారన్నారు.ఈ క్రమంలో వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నట్లు తెలుస్తోంది. బుధవారం రాత్రి పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలతో ఆమె భేటీ కానున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక సమక్షంలో షర్మిల హస్తం పార్టీలో ఈ నెల 4న గురువారం చేరనున్నట్లు సమాచారం. ఆమెతో పాటు 40 మంది

- మిగతా 2లో పేజీలో



## సిఎం రేవంత్‌తో నీతి ఆయోగ్ చైర్మన్ భేటీ

- రాష్ట్ర ప్రభుత్వంతో కలసి పనిచేస్తామని హామీ నిధుల విడుదల..
- అభివృద్ధికి సహకరించాలన్న సిఎం రేవంత్
- రాష్ట్రాభివృద్ధి, కీలక రంగాలకు సంబంధించి ప్రాధాన్యత
- స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మెరుగైన పద్ధతులను అవలంబించాల

హైదరాబాద్,జనవరి2 జనవాహిని

సచివాలయంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ కుమార్ బేరి బృందం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కలతో సమావేశమయ్యారు. రాష్ట్ర సమగ్ర ప్రగతి, అభివృద్ధి అంశాలు, విధాన కార్యక్రమాలు, సహకారంపై చర్చించారు. సమర్థవంతమైన పాలనకు మార్గదర్శక సూత్రంగా కో-ఆపరేటివ్ ఫెడరలిజం ప్రాముఖ్యతను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. నీతి ఆయోగ్, రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లు



పరిష్కరించడానికి కలిసి పనిచేయడానికి అంగీకరించాయి. రాష్ట్రాభివృద్ధి, కీలక రంగాలకు సంబంధించి ప్రాధాన్యతలను, రాష్ట్ర అవసరాలను ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి తమవంతుగాసహకారమందిస్తామన్నారు. కేంద్రం నుంచి అందవలసిన న్యాయమైన కేటాయింపులు, ఃవిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రాష్ట్రానికిచ్చే నిధులు, వనరుల మంజూరు గురించి చర్చించారు. ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ దృష్టికి తీసుకొచ్చిన అంశాల్లో 16వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చే నిధుల కేటాయింపు పెరిగేలా చూడాలన్నారు. ఆరోగ్యం, విద్యలో మౌలిక సదుపాయాల

- మిగతా 2లో పేజీలో



2లో

## కాళేశ్వరం అవినీతిపై కాంగ్రెస్ దోబూచులాట

- మాజీ సిఎం కెసిఆర్‌ను రక్షించే పనిలో రేవంత్ రెడ్డి
- సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్న
- నిజాయితీ ఉంటే సిబిఐ విచారణకు లేఖ రాయాలి
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి, బిజెపి నేత కిషన్ రెడ్డి

## మెట్రో విస్తరణపై సిఎం రేవంత్ సమీక్ష

**ఐదు సెక్టార్లలో అబివృద్ధికి ప్రణాళిక**


**ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం**

హైదరాబాద్,జనవరి2 జనవాహిని

మెట్రో రైల్వేపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మెట్రో లైన్ పొడిగింపు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెట్రో మార్గం ప్రణాళికలపై అధికారులు ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎయిర్‌పోర్టుకు మెట్రోను రద్దు చేయటం లేదని ఇప్పటికే స్పష్టత ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. పలు అంశాలను దృష్టిలో ఉంచుకుని వాటిని నవీకరిస్తున్నట్లు తెలిపారు.విమానాశ్రయానికి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే దూరం తగ్గించి మెట్రో నిర్మిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. బీహెచ్ఈఎల్ నుంచి ఎయిర్‌పోర్టుకు 32 కిలోమీటర్లు ఉంటుందన్న సీఎం రేవంత్.. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో ఉంటుందని చెప్పారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద ఎయిర్‌పోర్టుకు వెళ్లే మెట్రో లైన్‌ను లింక్ చేస్తామని వెల్లడించారు.అవసరమైతే మియాపూర్ నుంచి




- మిగతా 2లో పేజీలో



## పార్లమెంట్ ఎన్నికలపై బిఆర్ఎస్ దృష్టి

- మిగతా 2లో పేజీలో

**నేటినుంచి పార్టీ నేతలతో కెటిఆర్ సమీక్ష**

**వచ్చే లోక్‌సభలో గెలుపే లక్ష్యంగా భేటీలు**

హైదరాబాద్,జనవరి2 జనవాహిని

తెలంగాణ ఎన్నికలలో పరాభవంతో డీలా పడిపోయిన బీఆర్ఎస్ నేతలు, శ్రేణులను వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం సమాయత్తం చేయడంపై బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు ఇందు కోసం కసరత్తు ప్రారంభించారు. కసరత్తులో భాగంగా కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ శాసనసభ్యులు, ముఖ్యనేతలతో వరుస భేటీలకు రెడీ అయ్యారు. బుధవారం నుంచి

# ఎపిలో కాంగ్రెస్ కు జవజీవాలు కల్పించే యత్నం

(మొదటి పేజి తరువాయి)

నేతలు కాంగ్రెస్ లోచేరనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం అంద బాటులోని పార్టీ ముఖ్య నేతలతో షర్మిల సమావేశం అయ్యారు. పార్టీ విలీనం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రెండు రోజులు ఓపిక పడితే అన్ని విషయాలపైనా క్లారిటీ వస్తుందని షర్మిల చెప్పారు. కాగా, గురువారం మధ్యాహ్నం కుటుంబ సమేతంగా షర్మిల ఇడు పులపాయకు బయలుదేరనున్నారు. కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహ పత్రికను సాయంత్రం వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఉంచి నివాళి అర్పించనున్నారు. అన్ని విషయాలపై రెండు రోజుల్లో స్పష్టత ఇస్తానని షర్మిల వెల్లడించారు. తనతో కలిసి నడుస్తానన్న ఎమ్మెల్యే ఆర్కేకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్న షర్మిల..

తెలంగాణ ఇవ్వడం వల్లే ఏపీలో కాంగ్రెస్ నష్టపోయిందని అన్నారు. ఏఐసీసీ పదవి చేపడితే ఇరు తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం చేసే అవకాశం ఉంటుం దన్న నేతల వాదనతో ఆమె ఏకీభవించారు. తెలంగాణలో సాధించిన విజయాల స్ఫూర్తితో ఏపీలోనూ పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోందని, ఇందులో భాగంగానే షర్మిలకు కీలక పదవి అప్పగించాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అటు, వైఎస్ షర్మిలకు ఏఐసీసీలో కీలక పదవి దక్కే అవకాశం ఉందని వైఎస్సార్టీపీ ప్రధాన



కార్యదర్శి తూడి దేవేందర్ రెడ్డి వెల్లడించారు. ఆమె ఎల్లుండి కాంగ్రెస్ పార్టీలో చేరతారని చెప్పారు. పార్టీ నేతలకు కీలక పదవులు ఉంటాయని షర్మిల స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. సమావేశం అనంతరం షర్మిల కుటుంబ సమేతంగా ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి ఇడుపులపాయకు బయలుదేరి వెళ్లారు. కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహ పత్రికను వైఎస్సార్ ఘాట్ వద్ద ఉంచి నివాళి అర్పిస్తారు. జనవరి 4వ తేదీన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తున్నట్లు ఆమె నేతలకు తెలిపారు.ఇందులో భాగంగానే ఆమె బుధవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారని తెలుస్తోంది. ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిపిన తర్వాత షర్మిల పార్టీ విలీనానికి సంబంధించిన అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోన్న విషయం తెలిసిందే. ఏపీలో మళ్లీ పూర్వవైభవం కోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ అందులో భాగంగానే షర్మిలను పార్టీలోకి ఆహ్వానించింది. ఇక షర్మిలకు ఏపీ పార్టీ పగ్గాలు అప్పగించేందుకు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపు తోందని సమాచారం. ఈ మేరకే ఇప్పటికే షర్మిల భర్త అనిల్ కుమార్‌తో ఇప్పటికే ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలు చర్చలు జరిపినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇక షర్మిలను తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకురావడంలో.. కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక పాత్ర పోషించినట్లు చెబుతున్నారు.దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి డీకే సన్నిహితుడుకావడంతోనే కాంగ్రెస్ పెద్దలను ఒప్పించి, ఏపీలో షర్మిలకు పార్టీ పగ్గాలు అప్పగించడానికి ఆయన రంగం సిద్ధం చేసినట్లు గతంలో వార్తలు వచ్చాయి. మరి షర్మిల తిరిగి కాంగ్రెస్‌లోకి చేరడం ఆ పార్టీకి ఏమేర ఉపయోగపడుతుంది.? ఇది ఏపీ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు నాంది పలుకుతుందో చూడాలి.

# పార్లమెట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లను ఓడించాలి

సిద్దిపేట,జనవరి2 వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలు బీజేపీ, కాంగ్రెస్‌కు పట్టవని అన్నారు. కేసీఆర్‌కు రైతుల మీద ఉన్న ప్రేమ కాంగ్రెస్‌కి ఉందా అని నిలదీశారు. 4 వేల ఫించన్ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 9వ తేదీన 2 లక్షలు రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు మాట తప్పారన్నారు. 6 కాంగ్రెస్ గ్యారెంటీలపై ప్రశ్నిస్తుంటే తనకు



తొందరెక్కువ అని అంటున్నారు..కాంగ్రెస్ నేతలు ఏం చెప్పారో అదే తాను గుర్తుచేస్తున్నానని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. మంగళవారం నాడు దుబ్బాకలో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ... ప్రభుత్వం రాలేదని నిరాశ పడవద్దని మనకు ఇది ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదేనని చెప్పారు. తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామ రక్ష లాంటిదన్నారు. మనం ఎన్నో విజయాలు, అపజయాలు చూశాం.. మనకు పూల బాట తెలుసు, ముళ్ల బాట తెలుసు నని అన్నారు. బీఆర్ఎస్ లేకుంటే తెలంగాణనే లేదన్నారు. కాంగ్రెస్ నేతలు అధికారంలోకి రావడానికి ఒకటి కాదు రెండు కాదు.. 412 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. కరెంట్ బిల్లు కట్టవద్దని తాము అధికారంలోకి రాగానే 200 యూనిట్లు ఫ్రీ అని కాంగ్రెస్ నేతలు చెప్పారన్నారు. ఇప్పుడు మాత్రం ముక్కుపిండి మరీ కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము రాగానే రైతు బంధు 15000 ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రజలతో కలిసి మెలిసి ఉందాం.. తెలిసో తెలియకో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే సరిదిద్దుకుందామన్నారు. భవిష్యత్తు మనదే.. కార్యకర్తలు అధైర్య పడద్దని చెప్పారు. ఏడాది తర్వాత ఖచ్చితంగా ప్రజలు మళ్లీ మనల్నే ఆదరిస్తారని.. ఇప్పటికే ప్రజల్లో ఆలోచన మొదలైందన్నారు. రెండు జాతీయ పార్టీలకు కేంద్రంలో అధికారం కావాలి తప్ప, తెలంగాణ ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. తెలంగాణ రాగానే లోయర్ సీలేర్ పవర్ ప్రాజెక్టు ఉన్న ఏడు మండలాలను బీజేపీ ఆంధ్రలో కలిపిందని.. దానికి కాంగ్రెస్ మద్దతును ఇచ్చిందని ధ్వజమెత్తారు.

ఆ రోజు రాజ్యసభలో కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోతే ఆ ఏడు మండలాలు ఆంధ్రలో కలిసేవి కాదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు పట్టవన్నారు. రాష్ట్ర హక్కుల కోసం పోరడాలంటే అది బీఆర్ఎస్‌కే సాధ్యమన్నారు. బీజేపీ అడుగులకు మడుగులు వత్తే పార్టీ కాంగ్రెస్ అని హేలన చేశారు. రేపు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగాలంటే ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ వైఖరిని ప్రజల్లో చర్చకు పెట్టాలని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై కాంగ్రెస్ దోబూచులాట


హైదరాబాద్,జనవరి2: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పట్ల అనేక సార్లు ప్రస్తావించిన నేతలు ఇప్పుడు పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వంపై విచారణ కోరుతూ కేంద్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం లేఖ ఎందుకు రాయటం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ లేఖ రాస్తే.. 48 గంటల్లో కేంద్రం సీబీఐ విచారణ చేపడుతోందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటి కాదంటే.. సీబీఐ విచారణ కోరాలన్నారు. న్యాయ విచారణ పేరుతో కేసీఆర్‌కు మేలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలంగాణ బీజేపీ చీఫ్ విమర్శించారు. ప్రధానంగా రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. లక్షకోట్ల రూపాయల అవినీతి ప్రాజెక్టు విషయంలో ఎందుకు సీబీఐ విచారణకు కోరడం లేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ కుంగిందన్నారు. అన్నారం ప్రాజెక్టు కూడా గ్యారేంటీ లేకుండా పోయిందన్నారు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ఇమేజ్‌ను గోదావరి పాలు చేసిందని ఎద్దేవా చేశారు. అంతేకాదు ఈ ప్రాజెక్టు గురించి మరింత విశ్లేషణ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ ప్రాజెక్టు గురించి 20 అంశాలపైన నేషనల్ డ్యాం సెఫ్టీ అథారిటీ ప్రశ్నలు అడుగగా ప్రభుత్వం మారినా కూడా వివరాలు అందజేయలేదని గుర్తు చేశారు. 20 అంశాలలో 11 అంశాలకే అరకొర సమాధానాలు చెప్పారని వెల్లడించారు.

## ఎన్టీఆర్ నినాదంతో మరోమారు ప్రజల్లోకి

అమరావతి,జనవరి2: పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఎన్టీఆర్ ఇచ్చిన రా కదలిరా పిలుపునే మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడించారు. స్వర్ణయుగం తెలుగుదేశంతోనే సాధ్యమనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నాం. అని ఆయన మీడియాతో అన్నారు. విధ్వంసాలు, వైఫల్యాలు తప్ప జగన్ పాలనలో అభివృద్ధి అనేది భూతద్దంలో వెతికినా కనిపించదని విమర్శించారు. రాష్ట్రాన్ని చీకటిమయం చేసి ఆంధ్రప్రదేశ్ ని ఆందోళనప్రదేశ్ గా మార్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. 'అన్ని సభలు తెలుగుదేశం- జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతాయి. చంద్రబాబు- పవన్ కళ్యాణ్ కలిసి పాల్గనే సభలు త్వరలోనే ప్రకటిస్తాం అన్నారు. పార్లమెంట్ స్థాయి బహిరంగ సభలతో సంబంధం లేకుండా మేనిఫెస్టో ప్రకటన సభను ప్రత్యేకంగా నిర్వహిస్తాం.. వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చేందుకు ఎంతోమంది సంప్రదిస్తున్నారని తెలిపారు. కొత్త, పాత వారి సమన్వయం కోసం ఓ కమిటీ ఇప్పటికే పని చేస్తోంది. వైసీపీ నుంచి వచ్చే వారి పట్ల ఆచితూచి వ్యవహరిస్తామని అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా రేపటి నుంచి 'రా కదలి రా!' పేరిట తెలుగుదేశం కార్యక్రమాలు నిర్వహించబోతోంది.. తెలుగుదేశం- జనసేన ఎన్నికల గుర్తులతో సరికొత్త లోగో ఆవిష్కరించారు.. సైకిల్ -గాజు గ్లాసుతో కూడిన లోగోను అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. అనంతరం పంచాయితీల సమస్యలపై రేపు సర్పంచులతో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నారు.

# ప్రజల్లో "పెట్రోల్" భయాలు..

పలు ప్రాంతాల్లో అమ్మకాలపై పరిమితి..



: కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన 'హిట్ అండ్ రన్' చట్టంపై ట్రక్కు(లు, బస్సు, లారీలు, ట్యాంకర్ల డ్రైవర్ల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ కేసుల్లో ఎక్కువ కాలం శిక్షతో పాటు జరిమానా భారీగా ఉండటాన్ని వారు వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తున్నారు. పలు నగరాల్లో రోడ్లపై ఆందోళనలు చేశారు. అయితే డ్రైవర్ల సమ్మె వల్ల సామాన్య ప్రజానీకంలో భయాలు మొదలయ్యాయి. ఆందోళన నేపథ్యంలో ట్యాంకర్ల డ్రైవర్లు కూడా విధులకు రాకపోవడంతో పెట్రోల్ కొరత ఏర్పడుతుందని భయపడుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలపై బిఆర్ఎస్ దృష్టి

(మొదటి పేజి తరువాయి)

వరుస భేటీలతో పార్లమెంట్ ఎన్నికలకు నేతలను సన్నద్ధం చేయబోతున్నారు. ఈ భేటీలలో లోక్ సభ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై చర్చించి నేతలకు, క్యాడర్ కు దిశా నిర్దేశర చేయనున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలలో సిట్టింగులకు టికెట్లు కేటాయించడం వల్లనే భంగపాటుకు గురయ్యామన్న అంచనాల నేపథ్యంలో కేటీఆర్ ప్రధానంగా లోక్ సభ అభ్యర్థుల మార్పుపై దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో సిట్టింగులకు టికెట్లు ఇవ్వకుండా ఉంటే మరిన్ని స్థానాలలో బీఆర్ఎస్ విజయం సాధించి అధికారపగ్గాలను అందుకుని ఉండేదన్న భావనలో ఉన్న పార్టీ అధినాయత్వం, అటువంటి పొరపాటు లోక్ సభ ఎన్నికలలో జరగకుండా పార్టీ అభ్యర్థుల ఎంపికలో ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలన్న నిశ్చయయంతో ఉంది. ఇటీవలి ఎన్నికల్లో గ్రేటర్‌లో బీఆర్ఎస్ కు ప్రజలలో గట్టి పట్టు ఉందని రుజువు కావడంతో ఇక్కడ ఉన్న రెండు పార్లమెంటు స్థానాలలోనూ అభ్యర్థులను రంగంలోకి దింపాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి స్థానాల నుంచి పార్టీ ఎవరిని పార్టీ బరిలోకి దింపనున్నదన్న దానిపై పార్టీలో ఆసక్తి వ్యక్తం అవుతోంది. ఈ రెండు లోక్‌సభ స్థానాల పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధించింది. దీంతో ఈ రెండు లోక్ సభ స్థానాలలోనే పోటీ కోసం తహతహలాడుతున్న బీఆర్ఎస్ ఆశావహుల సంఖ్య విపరీతంగా పెరిగింది.

ఇతర జిల్లాలకు చెందిన నేతలు సైతం ఈ రెండు స్థానాలలోనూ ఎక్కడో ఒక చోట నుంచి పోటీ చేయడానికి సక్తి చూపుతున్నారు. మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆసక్తి చూపుతుండగా.. మహబూబ్‌నగర్‌కు చెందిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిలూ కూడా రేసులో ఉన్నామంటున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సైతం తమ కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. సికింద్రాబాద్ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తనయుడు సాయికిరణ్ కూడా రేసులోకి వచ్చారు. అలాగే దాసోజు శ్రవణ్ కూడా ఇక్కడి నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. అయితే గ్రేటర్ పరిధిలోనే ఉన్న హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై మాత్రం బీఆర్ఎస్ పెద్దగా దృష్టి పెట్టడం లేదు.

# సిఎం రేవంత్‌తో నీతి ఆయోగ్ చైర్మన్ భేట



(మొదటి పేజి తరువాయి)

కోసం నిధులు కేటాయింపు పెంచాలన్నారు. ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 94(2) ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.1800 కోట్ల నిధుల విడుదల గురించి చర్చించారు. వినూత్న పాలనా పద్ధతులు, విజయవంతమైన నమూనాలను పరస్పరం సహకరించుకోవాలని అంగీకారం తెలిపారు. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మెరుగైన పద్ధతులను అవలంబించాలని నీతి ఆయోగ్ సూచించడం జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్సెస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి, రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో గ్రాడ్యుయేషన్ కోర్సులను అభ్యసిస్తున్న యువతలో నైపుణ్యాలను పెంపొందించాలని నిర్ణయించారు. సోలార్ ఎనర్జీని వినియోగించుకోవడంపై సమావేశంలొ చర్చించి రాష్ట్రానికి సహకరించాలని కోరింది. చర్చల్లో భాగంగా రాష్ట్ర సామర్ద్యాలను పటిష్టం చేయడానికిగాను స్టేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్.ఐ.టి) ను రాష్ట్రలో ఏర్పాటుపై దృష్టి సారించారు. అంతర్జాతీయ అత్యుత్తమ స్థాయిలతో మోడల్ ద్వారా సబర్మతి రివర్ ఫ్రంట్ మరియు నమామి గంగే వంటి ప్రోజెక్టుల మాదిరిగానే మూసి రివర్ ఫ్రంట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి కోసం సాంకేతిక సహకారం అందించాలని కోరారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్స్ ఏర్పాటు కోసం సహకరించాలని కోరారు. ల్గ÷దరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేందప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని భాగస్వామ్యంతో కలసి పనిచేయాలని నిర్ణయం. నీతి ఆయోగ్ పాలక మండలిలో రాష్ట్ర భాగస్వామ్యం కావాలని నీతి ఆయోగ్ కోరింది. నిర్మాణాత్మక మద్దతు మరియు సహకారం నీతి ఆయోగ్ కు అందిస్తామని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు సమావేశములో నీతిఆయోగ్ నుండి వైస్ చైర్మన్ సుమన్ కుమార్, మెంబెర్ విజయ కుమార్, డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్, డైరెక్టర్ అభినేష్ డాష్, ముత్తు కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువగా కాంగ్రెస్ ప్రభుత్వం



ఖమ్మం,జనవరి2 కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఉవ్వెత్తున నడుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదవాడిని అన్ని రంగాల్లో అదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకైక ఎజెండా అని స్పష్టం చేశారు. ప్రజలు కోరుకునేదే ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తప్పించుకోకుండా ఇబ్బందులను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తేల్చిచెప్పారు. మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణం పేరుతో మట్టి దిబ్బలను తరలించి కొంత మంది కోట్ల రూపాయల సంపాందించారని ఆరోపించారు. అక్రమార్కులను వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఖమ్మంలో కోట్లు విలువచేసే భూమిని కబ్జా చేస్తే వారి నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తి పేదలకు దక్కుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తిరిగి అప్పగించాలని లేకుంటే ప్రభుత్వం తన పని తను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

## మెట్రో విస్తరణపై సిఎం రేవంత్ సమీక్ష






(మొదటి పేజి తరువాయి)

రామచంద్రపురం వరకు, మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోను ఫైనాన్సియల్ డిస్టిక్ట్ వరకు పొడిగిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. తాము ప్రతిపాదిస్తున్న మెట్రో లైన్స్ గత ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తం కంటే తక్కువ అవుతుందని న్యూ ఇయర్ రోజున మీడియా ప్రతినిధులకు తెలిపారు. అందుకు తగ్గట్టుగానే అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. మెట్రో విస్తరణ, కొత్త మార్గాలపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు.

ఐదు సెక్టార్లలో హైదరాబాద్ మెట్రో అభివృద్ధికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు మెట్రో ఫేజ్ -2 పై అధ్యయనం పై త్వరగా రిపోర్ట్ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దారుషిఫా జంక్షన్ నుంచి శాలిబండ వరకు, దారుషిఫా నుంచి ఫలక్నుమా వరకు 100 ఫీట్ల రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రోడ్డు వైడింగ్ కోసం స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం పెట్టి సూచనలు అభ్యంతరాలు తీసుకోవాలి. ఈ మార్గంలో 103 మతపరమైన ప్రార్థనా మందిరాలు హెరిటేజ్ భవనాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకొని సమన్వయం చేసుకోవాలి. ప్రతిపాదిత మెట్రో మార్గాలను సూచించారు. ఈ ప్రణాళికలను సమగ్ర పద్ధతిలో త్వరగా సిద్ధం చేసి, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి లేఖ రాసేందుకు రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అమలు చేయాలి అంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.

- దిగ్విజయంగా జిల్లా విస్తృత స్థాయి సమావేశం.

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యువతకు విద్య, ఉపాధి అవకాశాలు.

- రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు.

- పోలవరం, పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం.

- కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం వస్తుంది.

- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్.




నంద్యాల ప్రతినిధి. జనవరి 2. జనవాహిణి న్యూస్.స్థానిక నంద్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ గారు హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్పులు చేసి ప్రజల పైన భారాన్ని మోపుతుందని మరియు రాష్ట్రంలో ఇసుక,వైన్,డ్రగ్ మాఫియా నడుస్తుందని తద్వారా రాష్ట్రంలోని యువత అంతా కూడా చెడిపోయి పక్కదారి పడుతున్నారని రాష్ట్రంలో ఒక ఉపాధి అవకాశాలు కానీ ఉద్యోగ అవకాశాలు కానీ కల్పించకుండా యువకులను ఈ విధంగా తప్పుదారి పట్టించడమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యంగా పనిచేస్తున్నాడని విమర్శించారు మరియు దేశంలో మోడీ ప్రభుత్వం మతాల పరంగా,కులాల పరంగా వేరుచేసి మైనార్టీల పైన దళితుల పైన,గిరిజనుల పైన,మహిళల పైన,దాడులు చేస్తూ రాజకీయం చేస్తున్నదని వారు దుయ్యబట్టారు,2024 సాధారణ ఎన్నికల్లో దేశంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవం సంతరించుకొని అధికారం చేపడతానని ఆశాభావం వ్యక్తం చేశారు కష్టపడి పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తించుకొని వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎవరు కూడా నిరాశ పడొద్దని కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా రాయలసీమకు ఉత్తరాంధకు బుందేల?ండ్ తరహా ప్యాకేజీని రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీని పండగ సిలిండర్ 500 రూపాయలకు ప్రతి సంవత్సరం ప్రభుత్వఉద్యోగాలు భర్తీ,రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని, కావున నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్యా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) మద్దిలేటి స్వామి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు బారగొడ్ల హుస్సేన్ బాషా,బోయ రమణ,నంద్యాల జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు అబిబ్ పఠాన్ ఖాన్,జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు నాగలింగం,నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు ఫరూఖ్,బనగానపల్లె నియోజకవర్గం సభ్యులు బాలు యాదవ్,పాణ్యం నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు సాంబశివుడు,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి శాంసుల్ హక్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బు యాదవ్ డోన్ మండల అధ్యక్షులు వడ్డే రాజశేఖర్,సిరివేళ్ళ మండల అధ్యక్షులు పసుపులేటి లక్ష్మి నరసింహ,మరియు మిగతా మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు...ఇంటింటా ఆశీర్వచనాలు..




నంద్యాల ప్రతినిధి. జనవరి 2. జనవాహిణి న్యూస్.నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు నివర్తిపురం కొలిమి పేటలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా,వార్డు ఇంచార్జ్ జలీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. వైయస్సార్ ప్రభుత్వంలో కలిగిన మేలును ఇంటింటా ప్రజలకు వివరించి సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని ప్రజల ఆశీర్వదిస్తున్నారు. ఇంతగా లబ్ధి ఇదివరకెన్నడూ లేదన్న అవ్వాతాతలు,అక్కచెల్లెమ్మలు,అన్నదమ్ముళ్లు అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు ఇంటింటా ఆశీర్వచనాలు ఎదురేగి స్వాగతాలు అందరి నోటా ప్రశంసల మధ్య పండగ వాతావరణంలో మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ప్రారంభమైంది. సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా చేసిన మంచిని వివరించి ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. అలాగే 82లక్షల రూపాయలతో సీసీ రోడ్స్ డ్రైనేజీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రారంభమైన రోజు నుండి అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించడంతో 'ప్రజలకు ఇంత మంచి చేశాం అని సగర్వంగా కాలరెగరేసి చెప్పే పరిస్థితిని సీఎం వైఎస్ జగన్ మాకు కల్పించారు' అని ముఖ్యమంత్రి జగన్ అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ,ఎక్కడా లేని రీతిలో ఇప్పటివరకు సంక్షేమ పథకాల ద్వారా ఆ ఇంట్లో కుటుంబ సభ్యులకు చేకూర్చిన ప్రయోజనాన్ని వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మూడేళ్లలోనే 99 శాతం అమలు చేశామని గుర్తు చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలు ,వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇంటి స్థలాల పంపిణీ మొదలు పిల్లలకు ఇంగ్లిష్ మీడియంలో చదువులు చెప్పించే వరకు జిల్లాల పునర్ వ్యవస్థీరణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివరించారు. వీటన్నింటిపై న్యాయస్థానాల్లో కేసులు వేసి అడ్డుకుంటున్న టీడీపీ దుష్ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియా వ్యవహార శైలినీ ప్రజలకు వివరించారు. ఇప్పటివరకు దేవుడి దయ,మీ అందరి చల్లని చూపులతో మంచి చేశామని. ఇక ముందు కూడా ఇంకా మంచి చేస్తామని, సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. వార్డు వైసిపి నాయకులు మహబూబ్ బాషా హుస్సేన్ వలి,జలీల్ భాషా,షఫీ ఇక్బాల్,చిరూ,మౌలాలి,హుస్సేన్ బాషా,బాబు ,పండు,వలి,ఖాసిం వలి,కరిముల్లా,హుస్సేన్ బాషా,హుస్సేన్ హరుణ్,అలీ,రియాజ్,రషీద్, చాంద్,రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్,బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్స్ గంగిశెట్టి శ్రీధర్ ,పామ్ షావలి,ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు,నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రమణ్యం,పున్న శేషయ్య,జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్స్ కృష్ణ మోహన్,మజీద్,శాదిక్,తబ్రీజ్, మజీద్,తమిమ్,కలాం బాషా,మేష చంద్రశేఖర్,కో ఆప్షన్ సభ్యులు సలాం ముల్లా,అమృత రాజ్, లక్ష్మీనారాయణ,కిరణ్ కుమార్,పార్థుడు,దేవ నగర్ భాష, రహంతుల్లా,దండే సుధాకర్, సోమశేఖర్ రెడ్డి,టివి రమణ, అంజి,విజయ్ కుమార్ కారు రవికుమార్ దేవుని సిబ్బంది మున్సిపల్ అధికారులు వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.



# అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు ఫారం ఇస్తే సరిపోతుంది

**- జడ్పీటిసి తీగల తిరుమల గౌడ్**

కామారెడ్డి జనవరి 02 జనవాహిణి ప్రజాపాలన దరఖాస్తుల ను అన్ని గ్రామ, వార్డులలో పుష్కలంగా అందు బాటులో ఉంచామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జడ్పీటిసి తీగల తిర్మల్ గౌడ్ తెలిపారు. ప్రజాపాలన నాల్గవ రోజైన మంగళవారం నాడు దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామం లో కొనసాగుతున్న కార్యక్రమ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లు, దరఖాస్తు ఫారాలు నింపేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు, గ్రామ కార్యదర్శుల వద్ద ఉన్న దరఖాస్తులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీరు, టెంట్, కుర్చీల వంటి సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేస్తున్న దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. గ్రామాలలోని కుటుంభా లకనుగుణంగా కలర్ లో ముద్రించిన దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని, కుటుంబ యజమాని రేషన్ కార్డు, ఆధార్ కార్డు చూయించి ఉచితంగా దరఖాస్తు ఫారం పొంది వాలంటీర్లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహాకారంతో ఫారం పూరించి కుటుంబం నుండి అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు ఫారం ఇస్తే సరిపోతుందని అన్నారు.. ఏ ఏ పథకాలకు లబ్ధి కావాలో ఆయా పథకాలకు టిక్ మార్కు చేయాలని, రేషన్ కార్డు లేకుంటే లేదని, కొత్తది కావాలని, రేషన్ కార్డులో కొత్తగా సభ్యుని పేరు చేర్చాలంటే కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్కన నూతన సభ్యుడు అని నమోదు చేయాలని జడ్పీటిసి తెలిపారు. . అనివార్య కారాణాలవల్ల నేడు దరఖాస్తు చేసుకోలేని వారు లబ్ది చేకూరాదేమోనని బయపడవలసిన అవసరం లేదని, ఈ నెల 6 లోగా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయవచ్చని అన్నారు. ఇప్పటివరకు స్వీకరించిన



దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజయ్ రావు , సర్పంచ్ స్వరూప సంజీవరెడ్డి, ఆశాని జ్యోతి మల్లారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ ముదామ్ గంగయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.సరూర్ నగర్ కా రాజా!?

# బొజ్జ దశరథ రామిరెడ్డి అరెస్టును ఖండిస్తున్నాం....

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ.**



నంద్యాల ప్రతినిధి. జనవరి 2. జనవాహిణి న్యూస్.2016 లోని పాత కేసును తిరగతోడి బొజ్జా దశరదరామి రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి, జైలుకు పంపటం దుర్మార్గం. దశరథరామిరెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం. రాయలసీమ సాగునీటి సాధన కోసం ఉద్యమిస్తున్న బొజ్జ దశరథ రామిరెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించింది. గత 12 సంవత్సరాలుగా రాయలసీమ నీటి హక్కుల కోసం బొజ్జా దశరథరామిరెడ్డి అనేక పోరాటాలు సాగించారు. అధికారం చేపట్టిన వెంటనే రాయలసీమకు సంపూర్ణంగా సాగనీరు, తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పారు. రాయలసీమలో ప్రాజెక్టుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారటానికి జగన్మోహన్ రెడ్డి వైఖరే కారణం. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న వారిని అక్రమంగా అరెస్టులు చేయిస్తూ, బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గం. ప్రజాతంత్ర వాదులంతా బొజ్జా దశరథ రామిరెడ్డి అరెస్టును ఖండించాలని కోరుతున్నాం

# ఘనంగా 2024 ఆంగ్ల సంవత్సర వేడుకలు



కామారెడ్డి జనవరి 02 జనవాహిణి నూతన సంవత్సరంలో మనుషులు సుఖ సంతోషాలతో జీవించాలని, మానవత్వం విలువలు ఎరిగి మనిషిని మనిషిని గౌరవించే పరిస్థితులు కలిగి, మనుషులు ఒకరినొకరు ప్రేమ సంతోషాలతో సహవాసం కలిగి జీవించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బీసు సంతోష్ కుమార్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోనీ దోమకొండ మండల ప్రెస్ క్లబ్ కార్యాలయం లో సోమవారం 2024 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏడాదంతా ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలన్నారు. గత అనుభవాలను మననం చేసుకుంటూ నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రజా ప్రతినిదులు స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుంటు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ,ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వర్ , ప్రజా ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తా

- ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి



కామారెడ్డి జనవరి 02 జనవాహిణికామారెడ్డి జిల్లా బీబీపేట మండలం మాందాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రముఖ వ్యాపారవేత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మించి పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడానికి కృషి చేస్తానని ఆయన గ్రామస్తులకు తెలిపారు. తక్షణమే పనులు చేపడతానని ఉపాధ్యాయ బృందానికి, గ్రామ పెద్దలకు, ప్రజలకు మాట ఇచ్చారు. తమ గ్రామంలో పాఠశాల నిర్మాణానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ముందుకు వచ్చిన తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోమకొండ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ ,గ్రామ సర్పంచ్ అలవాల రేవతి శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ చింతకుంట రాకేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాత సత్యనారాయణ, రంజిత్ రెడ్డి ,రాజు, నరసింహులు ,రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లతో పాటు యువజన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను అన్ని గ్రామ, వార్డులలో అందుబాటులో ఉంచాం



కామారెడ్డి, జనవరి 02, జనవాహిణి ప్రజాపాలన దరఖాస్తుల ను అన్ని గ్రామ, వార్డులలో పుష్కలంగా అందుబాటులో ఉంచామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజాపాలన నాల్గవ రోజైన మంగళవారం నాడు దోమకొండ మండలం లింగుపల్లి, తూజాల్పూర్, బిక్నూర్ మండలం బస్వాపూర్, మాచారెడ్డి మండలంలోని బండ రామేశ్వర్ పల్లి, అక్కాపూర్, పాల్వంచ, రామారెడ్డి మండలంలోని ఖానాపూర్ లో కొనసాగుతున్న కార్యక్రమ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లు, దరఖాస్తు ఫారాలు నింపేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు, గ్రామ కార్యదర్శుల వద్ద ఉన్న దరఖాస్తులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీరు, టెంట్, కుర్చీల వంటి సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేస్తున్న దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. గ్రామాలలోని కుటుంబాలకనుగుణంగా కలర్ లో ముద్రించిన దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని, కుటుంబ యజమాని రేషన్ కార్డు, ఆధార్ కార్డు చూయించి ఉచితంగా దరఖాస్తు ఫారం పొంది వాలంటీర్లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహాకారంతో ఫారం పూరించి కుటుంబం నుండి అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు ఫారం ఇస్తే సరిపోతుందని అన్నారు.. ఏ ఏ పథకాలకు లబ్ది కావాలో ఆయా పథకాలకు టిక్ మార్కు చేయాలని, రేషన్ కార్డు లేకుంటే లేదని, కొత్తది కావాలని, రేషన్ కార్డులో కొత్తగా సభ్యుని పేరు చేర్చాలంటే కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్కన నూతన సభ్యుడు అని నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. . అనివార్య కారాణాలవల్ల నేడు దరఖాస్తు చేసుకోలేని వారు లబ్ది చేకూరాదేమోనని బయపడవలసిన అవసరం లేదని, ఈ నెల 6 లోగా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయవచ్చని అన్నారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు. గ్రామ సభల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తులను గ్రామ పంచాయతీ వారీగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. గత డిసెంబర్ 28 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన అభిహస్తం ఆరు గ్యారంటీల ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నదని, డిసెంబర్ 30న నాటికి మూడు రోజులలో 1,07,262 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, భిక్నూర్ , దోమకొండ, పాల్వంచ ఎంపిడిఓలు అనంత రావు, చెన్నారెడ్డి, జయంత్ రెడ్డి, మాచారెడ్డి తహసీల్ధార్ శ్వేత ( మండల ప్రత్యేకాధికారులు) , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సేవతోనే మానవ జీవితానికి సార్ధకత

## - కల్కి భగవాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమం



కామారెడ్డి జనవరి 02 జనవాహిణికామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నేటి అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా కామారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు కస్వ లలిత వెంకటేశం,పప్పుల రాజేందర్ శ్రావణి దంపతులు సహకరించడం జరిగింది. అన్నదాతలకు కల్కి ఆలయ సేవ సమితి సభ్యులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సేవతోనే మానవ జీవితానికి సార్ధకత వస్తుందని ప్రతి ఒక్కరూ సేవా తత్పరతను పెంపొందించుకోవాలని ప్రతి మంగళవారం అన్నదానానికి పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులకు ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. సేవ చేయడానికి డబ్బు ఒక్కటే అవసరం లేదని మంచి మనసు ఉంటే డబ్బుతో సంబంధంలేని ఎన్నో సేవా కార్యక్రమాలను చేయవచ్చునని అమ్మ భగవానులు తెలియజ ేయడం జరిగిందని అన్నారు.

మంగళవారం సందర్భంగా అమ్మ భగవానులకు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్,డాక్టర్ బాలు,కొమిరిశెట్టి దిగంబర్,పార్శి శ్రీనివాస్ సిద్ధంశెట్టి శ్రీనివాస్, ఏర్రం చంద్రకళ, పబ్బ జ్యోతి,పార్శి మంజుల,పవన,రుక్మిణి లు పాల్గొనడం జరిగింది.

# మన సంస్కృతి మరవొద్దు



కామారెడ్డి జనవరి 02 జనవాహిణి

నూతన సంవత్సరమంటే
కేకులు కోసి - మొహాలకు
పూసుకోవడం కాదు..
అర్ధ రాత్రి కేకలు వేసి -
అరిచి చెప్పడం కాదు..
గుళ్ళోకి వెళ్ళి - ఈ సంవత్సరం అంతా
మంచి జరగాలని దణ్ణాలు పెట్టుకోడం కాదు

ఏం సాధించామని - ఎగిరి
గంతులు వేయడం..
ఎవరికి ఉపయోగపడ్డామని -
పార్టీలు చేసుకోవడం..

దేశ సంస్కృతిని దిగజారుస్తూ..
పరాయి సంస్కృతికి పట్టం కడుతూ..
తప్ప తాగి ఉన్మాదులుగా -
అర్ధ రాత్రి వెర్రి కేకలు దేనికి..

గర్వంగా చెప్పుకోగలిగే -
దేశానికి ఉపయోగపడే పని -
ఒక్కటైనా చేశామా ! -అని
తిరిగి చూసుకోవాలి..

స్వార్థపు గీతను దాటి -
ఒక్కరికైనా సాయం చేశామా!
మంచి మాటైనా చెప్పగలిగామా!
మనస్పూర్తిగా మరొకరి క్షేమాన్ని
కాంక్షించామా! - అని పరిశీలించుకోవాలి..

నూతన సంవత్సరం అంటే..
గత సంవత్సరం చేయాలనుకుని చేయలేక
ఆగిపోయిన పనులకు-
ఈ సంవత్సరం చేయాల్సిన పనులకు-
ప్రణాళిక సిద్ధం చేసుకోవడం..

మనల్ని మనం విమర్శనాత్మక
పరిశీలన చేసుకోవడం..
మనలోని మంచి చెడులను
విశ్లేషించుకుని - మనల్ని మనం
సంస్కరించుకోవడం..

మన కోసం మనం కాకుండా
దేశం కోసం కొంతైనా మన సమయాన్ని
వినియోగిస్తూ - సాధ్యమైనంత
మంచి ప్రవర్తనతో పదిమందికీ
ఆదర్శ ప్రాయంగా నిలవడం..

# ప్రజాపాలన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎజెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్





కరీంనగర్:(జనవాహిణి చిట్యాలబాబు)
చిగురుమామిడి జనవరి 02, 2024:
ప్రజా పాలనలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రజ పాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. మంగళ వారం మండలంలో నవాబుపేట, ఒగులాపుర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం గ్యారంటీ హామీలను అమలు పరిచేందుకే ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందన్నారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్ల మంజూరి, పక్కా గృహ నిర్మాణ పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం పైరవీలు లేకుండా నిజాయితీగా, పారదర్శకంగా పేద ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. ఈనెల ఆరు తారీఖు వరకు దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. రేషన్ కార్డ్ లేని వారు ప్రత్యేక కౌంటర్లో ధరకాస్తు చేసుకోవాలని లబ్ధిదారులు జడ్పిటిసి సూచించారు. ఈ కార్యక్రమములో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో మామిడాల నర్సయ్య, డీఈ రవిప్రసాద్, మండల వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ పార్ధ సారధి, వివిధ శాఖల అధికారులు సర్పంచులు సుద్దాల ప్రవీణ్, బోయిని శ్రీనివాస్, ఎంపీటీసీ మంకు స్వప్న, ఉపసర్పంచ్ లు ఎనగందుల రాజయ్య, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, నాయకులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఠాకూర్ నరేందర్ సింగ్, షాబొద్దీన్, బోయిని వేణు, ఠాకూర్ దిలీప్ సింగ్, బోయిని వంశీకృష్ణ, జితేందర్ సింగ్, పిల్లి తిరుపతి, ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్ తో పాటు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుకు ప్రాణం పోస్తాం....

## గత పాలకుల నిర్లక్ష్యం- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు గ్రహపాటు











రోడ్ల అభివృద్ధి కోసం 300 కోట్లు
తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనవాహిని న్యూస్):వచ్చే ఐదు సంవత్సరాలలో మూడు వేల కోట్ల రూపాయల నిధులతో వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనములో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా జిల్లా అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని, రాబోవు రోజులలో నియోజకవర్గ ప్రజలందరికీ అన్నలా ఉండి జిల్లాను అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు గత పాలకులు అన్యాయం చేశారని, ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా ప్రజలకు సాగు, త్రాగునీరు అందించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లాలోని పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల రహదారులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని రోడ్ల నిర్మాణం కోసం రూ. 300 కోట్ల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పరుస్తామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ప్రజలకు రేషన్ కార్డులు అందలేదని, దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ముందుగా రేషన్ కార్డులు అందజేస్తామని తెలియజేశారు. రేషన్ కార్డుల తర్వాత ఎన్నికలకు ముందు చెప్పినట్లు 6 గ్యారంటీలను అమలుపరుస్తామని అన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపిందని, వీటన్నింటినీ అధిగమించి ప్రతి ఇంటికి ఆరు గ్యారంటీలను అందజేస్తామని, రెండు లక్షల రూపాయల రుణమాఫీని కూడా అమలుపరస్తామని అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో అధికారులు అవినీతికి పాల్పడితే తీవ్ర చర్యలలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా అర్హులైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు లక్ష నూట పదహారు రూపాయల చెక్కులను అందజేశారు. ఎన్నికలకు ముందు మంజూరైన నిధుల చెక్కులు ల్యాప్స్ కాకుండా, లబ్ధిదారులకు లాభం చేకూరాలనే ఉద్దేశంతో చెక్కులను అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో ఇట్టి డబ్బులతో పాటు ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, వికారాబాద్ నియోజకవర్గ ఎంపీపీలు, సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన అర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడుతున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక



వ్యవస్థను బలోపే తానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయార య్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ముగురునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యుల ను చేయడంతో పాటు, గ్రామాలను పరిపుష్టం చేసేలా కార్యక్రమాలను రూపొందించాల్సి ఉంది.

# నిర్వీర్యం చేస్తున్న సమాంతర వ్యవస్థ

## గ్రామాలకు నేరుగా నిధులతోనే మార్పు - ఉపాధిహామీని గ్రామాభివృద్ధికి జోడించాలి

విజయవాడ,జనవరి2
గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నప్పటికి సమాంతర వ్యవస్థను నడపడం వల్ల గ్రామాల రూపురేఖలు మారడం లేదు. గతంలో జన్మభూమి కమిటీలను విమర్శించి న జగన్ ..తాను అధికారం చేపట్టాక వలంటీర్లను పెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వైకాపా ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వలంటీర్ వ్యవస్థ సర్పంచ్‌ల బాధ్యతలను విస్మరించేలా చేయడమే గాకుండా.. గ్రామాల్లో వారి అజమాయిషీ లేకుండా చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలకు ఉపక్రమించడం లేదు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్ధంగా శిక్షించేలా చట్టం రూపొందించారు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న నిర్ణయంతోనే గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి.

ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించడంపై నిర్నయం తీసుకోవాలి.కేంద్రం ఇందుకు ముందుకు రావాలి. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవడం సహా అనేక విషయాల్లో రాష్ట్రాలతో ప్రభుత్వం చర్చించాలి. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది.
అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించ వచ్చని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు.
పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.

# మేడారానికి పెరుగుతున్న భక్తుల రాక

ములుగు,జనవరి2: మేడారంలో జాతర సందడి నెలకొంది. ఇప్పటి నుంచే భక్తులు తరలి వచ్చి గద్దెల వద్ద పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకోసారి మాఘశుద్ధ పౌర్ణమి రోజున గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం అవుతుంది. నాలుగు రోజులపాటు మేడారం జాతర ఘనంగా కొనసాగుతుంది. ఈ ఏడాది మేడారం జాతర ఫిబ్రవరి 21వ తేదీన మొదలై 24వ తేదీన ముగియనుంది. అయితే భక్తులు ముందే తరలివచ్చి వనదేవతలకు ముందస్తు మొక్కులు చెల్లించు కుంటున్నారు. ములుగు జిల్లా లోని మేడారం అభయారణ్యంలో ప్రతి రెండు సంవత్సరాలకోసారి జరిగే వనదేవతల జాతర ఘనంగా జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే పనదేవతల జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు చత్తీస్గఢ్ జార్ఖండ్ నుండి గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు. సుమారు కోటి మంది భక్తులు తరలిరావడంతో నాలుగు రోజులపాటు మేడారం జనసంద్రంగా మారుతుంది. జాతర సమయంలో గిరిజన దేవతలకు మొక్కులు చెల్లించుకోవడం ఇబ్బంది అనుకున్న భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర సమయంలో గ్దదెల వద్ద మొక్కులు చెల్లించుకోవడం, మేడారంలో విడిది చేయడం కష్టం అనుకున్న భక్తులు సుమారు
రెండు నెలల సమయానికి ముందుగానే తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర సమయంలో గద్దల పైకి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పాటు జనం కిక్కిరిసి లైన్లలో గంటలు తరబడి నిలబడాల్సి వస్తుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని భక్తులు ముందుగానే తరలివచ్చి అమ్మవార్ల మొక్కులు చెల్లించుకుంటు న్నామని భక్తులు చెప్పారు. వనదేవతల జాతర ఈసారి బుధవారం రోజున ప్రారంభమై నాలుగో రోజు శనివారం వరకు కొనసాగుతుంది. అమ్మవార్లకు బుధవారం, ఆదివారం పవిత్ర రోజులుగా భావించే భక్తులు ముందస్తు మొక్కుల్లో భాగంగా ఆదివారం, బుధవారం రోజుల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ప్రస్తుతం ఆదివారం, సోమవారం నూతన సంవత్సరం రెండు రోజులు సెలవులు రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో మేడారానికి తరలివచ్చారు.

వేములవాడలో తొలి దర్శనం చేసుకుని ఇక్కడకు భక్తులు వస్తుంటారు. జాతర సమయంలో భక్తుల రద్దీతో పాటు కరోనా మరోసారి విజృంభి స్తుండడంతో ముందుగానే వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నామని మరి కొంత మంది భక్తులు చెబుతున్నారు. గత 15 రోజులుగా బుధ, ఆదివారాలతో పాటు సెలవు రోజుల్లో రోజుకు లక్ష మంది భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. దీంతో ఇక్కడ ఏర్పాట్లు కూడా ముందస్తుగానే చేపట్టారు.

# నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

## లేట్ ఫీజురూ.2,500తో చెల్లించేందుకు లాస్ట్ ఛాన్స్ - మరో 32 పరీక్షా కేంద్రాల పెంపు

హైదరాబాద్,జనవరి2 తెలంగాణలో ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజు గడువు జనవరి 3తో ముగియనుంది. ఆలస్య రుసుము రూ.2,500తో ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది. ఇప్పటివరకు ఫీజు చెల్లించని విద్యార్థులు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో కొన్ని కోర్సుల్లో కలిపి 10.59 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. ఫీజు చెల్లింపు గడవు ముగిసేనాటికి 9.77 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించారు. ఇంకా 82 వేల మంది విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో మరోసారి ఫీజు చెల్లించేందుకు ఇంటర్ బోర్డు అవకాశం ఇచ్చింది. ఇంటర్ రెగ్యులర్ విద్యార్థులు రూ. 500 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ గ్రూపుల విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల నిమిత్తం అదనంగా రూ. 210 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ విద్యార్థులు రూ. 710 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 10,59,233 మంది విద్యార్థులు వివిధ కాలేజీల్లో అడ్మిషన్లను పొందారు. వీరిలో 8,99,041 మంది విద్యార్థులు నిర్ణీత గడువులోపే పరీక్ష ఫీజులు చెల్లించారు. మరో 61,005 మంది విద్యార్థులు రూ.100 ఫైన్‌తో, 8,638 మంది విద్యార్థులు రూ.500ల ్ర÷న్‌తో, 5,212 మంది విద్యార్థులు రూ.1000 ్ర÷న్‌తో, 3,144 మంది విద్యార్థులు రూ.2000 ్ర÷న్‌తో చెల్లించారు. ఇప్పటి వరకు మొత్తంగా 9,77,040 మంది విద్యార్థులు మార్చి -2024 పరీక్ష ఫీజులను చెల్లించినట్లు ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించింది. తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూలును ఇంటర్ బోర్డు డిసెంబరు 28న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం వచ్చే ఏడాది
ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 17న ఎథిక్స్ / హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, ఫిబ్రవరి 19న ఎన్విరాన్‌మెంటల్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇంటర్ రెగ్యులర్ పరీక్షలతోపాటు, ఒకేషనల్ పరీక్షలు కూడా ఫిబ్రవరి 28న ప్రారంభంకానున్నాయి. ఇంటర్ ఫస్టియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 11 వరకు, ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12 వరకు జరుగనున్నాయి. ఇదిలావుంటే తెలంగాణలో ఇంటర్ పరీక్షా కేంద్రాల సంఖ్య ఈ ఏడాది పెరిగింది. ప్రస్తుత కేంద్రాలకు అదనంగా మరో 32 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పెరిగిన దృష్ట్యా పరీక్షాకేంద్రాలను పెంచాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య గతేడాదితో పోల్చితే ఈసారి 30 వేలు అదనంగా పెరిగింది. గతేడాది ఇంటర్ పరీక్షలకు 1,480 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 1,512 పరీక్షాకేంద్రాలను సిద్ధం చేయనున్నారు. ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫస్టియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 11 వరకు, ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12 వరకు జరుగనున్నాయి.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం

ముంబై,జనవరి2: సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, రచయిత్రి,మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పులే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో 1848 జనవరి 1న పూణెలిలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజికబాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు.

నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు. సావిత్రి బాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న జన్మించింది. ఆమెది రైతుకుటుంబం. సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. సావిత్రి బాయి తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలెను 1840లో వివాహమాడారు. ఆ దంపతులకు స్వంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావు (బ్రాహ్మణ వితంతువు కుమారుడు) ను దత్తత తీసుకున్నారు. 'జ్యోతీరావు పూలె' ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింప బడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి,12 మే 1848న దేశంలో బహుజనులకు మెట్టమెదటి పాఠశాల ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళ ఉపాద్యాయురాలు , దళితుల, స్త్రీల విద్యావ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమే. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొంది.ఈ నేపథ్యంలోనే 1849లో పూలే, సావిత్రీబాయి దంపతులను గృహ బహిష్కారానికి గురిచేశారు. ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవామండల్ అనే మహిళా సంఘన్ని కూడా స్థాపించింది. జెండర్ సమస్యలకు తోడుగా, కుల పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఈ సంస్థ కృషిచేసింది. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి పూలే. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెనమెట్ల కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో



'సత్యాన్ని' శోధించడానికి 1873 లో తన భర్త మహాత్మా పూలేతో కలసి 'సత్యశోధక్ సమాజ్ 'ను ప్రారంభించి బాల్యవివాహలకు, మూడనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేఖంగా మరియు వితంతువు పునఃర్వివాహల కొరకు అసమాన బ్రాహ్మనిజ వ్యవస్థకు వ్యతిరేఖంగా బలమైన ఉధ్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. అలా పురుడు పోసుకుని తన వద్దేవదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు.యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేసారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించి, క్షురకులను చైతన్యపర్చి, వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకుల చేత 1860లో సమ్మె చేయించారు సావిత్రీబాయి.
తరువాత 1873 సెప్టెంబరు 24న 'సత్యసోధక్ సమాజ్' అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, సత్యసోధన కోసం ఉద్యమాన్ని నడిపారు పూలే. ఈ సత్యసోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రీబాయి నేతృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శుభ కార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబరు 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యసోధక్ సమాజ్ ఆధ్వర్యన సావిత్రీబాయి వివాహం జరిపించారు.1868 నుంచి సావిత్రీబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం.
కరువు వాతపడిన కుటుంబాలలోని అనాధ బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాటశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించినారు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగానే గాదు, రచయిత్రిగా కూడా వేగుచుక్కగా నిలిచారు. 1854లోనే ఆమె తన కవితా సంపుటి 'కావ్యఫూలే'ను ప్రచురించింది. మరో కవితా సంపుటి 'పావన కాశీ సుభోధ్ రత్నాకర్'ను 1891లో ప్రచురించింది. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892లో పుస్తకరూపంలో వచ్చాయి.

# హెల్త్ అలవెన్స్ జీఓ విడుదల

## పార్కు వర్కర్లను చేర్చాలన్న సిఐటియు

## మిగిలిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



అమరావతి మున్సిపల్ కార్మి కుల సమ్మె ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. నేడు (మంగళవారం) చర్చలు జరగనున్నాయి. ఈ మేరకు డిఎంఎ ఆఫీసునుండి సమాచారం అందినట్లు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె. ఉమామ హేశ్వరరావు తెలిపారు. కార్మికసంఘాలతో జాయింట్ మీటింగ్ నిర్వహిం చను న్నట్లు ఆ సమాచారంలో పేర్కొన్నారని, ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి ఆదిమూలం సురేష్‌తోపాటు, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌కూడా పాల్గొంటారని తెలిపారని చెప్పారు. ఈ సమావేశంలోనైనా మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల ని కోరారు.

అంతకుముందు శానిటేషన్ డ్రైవర్లు, యుజిడి వర్కర్లు, మలేరి యా కార్మికులకు ఆక్యుపేషన ల్ హెల్త్ అలవెన్స్ చెల్లించేందుకు అంగీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. మున్సిపల్ కార్మిక సంఘాలు ఇచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ ఉత్తర్వులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. వెంటనే ఇది అమల్లోకి వస్తుందని, జిఓలో పేర్కొన్న మూడు విభాగాల సిబ్బందికి నెలకు రూ.6000 చొప్పున చెల్లిస్తామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) పార్కుల్లో పనిచేసే వర్కర్లకు కూడా హెల్త్ అలవెన్స్‌ను చెల్లించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘ ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రికి లేఖ రాశారు. డిసెంబర్లో సమ్మె ప్రారంభమైన తరువాత 28వ తేదీన సంఘ నాయకులతో చర్చలు జరిపారని, అంతకుముందు 2023 డిసెంబరు 14వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి చర్చించారని పేర్కొన్నారు.

ఈ రెండు సందర్భాల్లో యుజిడి, డ్రైవర్లు, మలేరియా కార్మికులతోపాటు పార్కులో పనిచేసే సిబ్బందికి ఓహెచ్‌ఏ మంజూరు చేస్తామని హామీనిచ్చారని జిఓలో అది లేదని తెలిపారు. 31వ తేదీన పంపించిన మినిట్స్ లోనూ అంగీకరించినట్లు ప్రస్తావించారని తెలిపారు.

అయినా జిఓలో పార్కు వర్కర్లను చేర్చకపోవడం సరికాదని, వెంటనే జిఓను సరిదిద్ది వారిని కూడా చేర్చాలని కోరారు. అదే సమయంలో మున్సిపల్ వర్కర్ల మిగిలిన డిమాం డ్లను కూడా పరిష్కరించాలని, అంతవరకు సమ్మె కొనసాగుతుందని పేర్కొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనవాహిని న్యూస్):ఈ రోజు జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం లోని సిబ్బంది, పోలీస్ అధికారులు నివాసం ఉండే క్యాటర్స్ ను, వాటర్ ప్లాంట్,గ్యాస్ ఆఫీస్, స్టోర్ రూమ్, పోలీస్ గెస్ట్ హౌస్,అర్మడ్ హెడ్ క్యాటర్స్ లోని వివిధ భాగలను, డిపిఓ లోని గార్డ్స్ లను, షటిల్ కోర్ట్, జిల్లా పోలీస్ కార్యాలయం లోని పరిసరాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పరిసరాలలో ఎలాంటి చెత్త చేదారాలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రతలను పాటించాలి, వాటర్ ప్లాంట్ లో నీటి నాణ్యతను ఇప్పటి కప్పుడు పరిశీలించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి పరిశుభ్రమైన త్రాగు నీటిని అందించాలి, దోబీ రూమ్, బార్బర్ రూమ్ ల ద్వారా సిబ్బందికి అందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సిబ్బందికి సహకరించాలని, అనంతరం ఎస్పీ గ్యాస్ కి సంబందించిన, వాటర్ ప్లాంట్ కి సంబందించిన, స్టోర్ రూమ్ కు సంబందించిన పలు రికార్డ్స్ లు పరిశీలించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్ ఆర్ ఐ, లు సూరపునాయుడు, అంజాత్ పాషా , ఆర్ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## గృహాలక్ష్మి పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ సర్కారు

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది.ఈ పథకం స్థానంలో అభయహస్తం పేరుతో రూ. 5 లక్షల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.కొత్త పథకం నేపథ్యంలో గృహలక్ష్మిని రద్దు చేస్తున్నట్లు జీవో జారీ చేసింది కాంగ్రెస్ సర్కారు. లబ్ధిదారులకు కలెక్టర్లు ఇచ్చిన మంజూరు పత్రాలను కూడా రద్దు చేశారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు.. గృహ నిర్మాణం కోసం రూ. 3 లక్షల ఆర్థిక సాయం చేసేందుకు గత ప్రభుత్వం గృహలక్ష్మి పేరుతో పథకాన్ని పెట్టిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుత ప్రభుత్వం దాని స్థానంలో అభయహస్తం పథకాన్ని అమలు చేస్తోంది.

**నీతి ఆయోగ్ సభ్యులకు సీఎం రేవంత్ ప్రత్యేక వినతిః**

హైదరాబాద్?ను కాలుష్య రహిత అర్బన్ గ్రోత్ హబ్?గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన సహకారం అందించాలని ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి.. నీతి ఆయోగ్? బృందాన్ని కోరారు. భాగ్యనగరానికి వచ్చిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీ, సభ్యుడు వీకే సారస్వత్?తో సచివాలయంలో సీఎంతో సమావేశమయ్యారు.

## బొగ్గులైన్ నిర్వాసితులకు పునరావాసం కల్పించి,వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన తర్వాతనే అక్కడి నుండి తరలించాలని డిమాండ్.

– మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.

నంద్యాల ప్రతినిధి. జనవరి 2. జనవాహిణి న్యూస్.

ఇదివరకే నంద్యాల జిల్లా కేంద్రంలో బొగ్గులైన్ నిర్వావాసితుల ఇండ్లను అధికారులు కూల్చడం జరిగింది. అయితే నాడు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అందుకు వ్యతిరేకస్తూ నిరసన వ్యక్తం చేశారు. నాడు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ముందుగా నిర్వాసితులకు పునరావాసం కల్పించి వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన తర్వాతనే బొగ్గులైన్ వాసులను అక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అందుకు ప్రభుత్వం స్పందిస్తూ అర్హులైన బొగ్గ లైన్ వాసులకు ఇదివరకే పట్టా పంపిణీ చేశారు. కాగా నిన్న జిల్లా అధికారులు ఆటోలలో మైకుల సహాయంతో ఈనెల జనవరి మూడో తారీఖున బొగ్గులైన్ నివాసులు కచ్చితంగా ఖాళీ చేయాల్సిందిగా ఇకపై సమయం ఇచ్చేది లేదంటూ తేల్చారు. ఈ సందర్భంగా ఈనెల మూడవ తారీఖున బొగ్గులైన్ వాసులను ఖాళీ చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంను ఆపాలని, బొగ్గులైన్ నిర్వాసితులకు ముందుగా పునరావాసం కల్పించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించ్చి,ఇంకా కొంత మందికి పట్టాలు రానివారికి పట్టాలు మంజూరు చేసి, లోన్స్ మంజూరు చేయించి తర్వాతనే వారిని తరలించాలని, జిల్లా కలెక్టర్ మనజీర్ జీలాని నీ నంద్యాల తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా కలెక్టర్ ను కలిసి విషయాన్ని వివరించారు. భూమా మాట్లాడుతూ బొగ్గులైన్ నివాసితులకి మౌలిక సదుపాయాలు,సరైన పునరావాసం కల్పించకుండా అక్కడ నివసించే వారిని ఖాళీ చేయించవదని,కొంతమందికి పట్టాలు మంజూరు కానివారికి పట్టాలు మంజూరు చేసి లోన్స్ ఇవ్వాలని వారికి తగిన న్యాయం చేసిన తరువాతనే సామరస్యంగా ఖాళీ చేయించాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. బొగ్గులైన్ నివాసితులకి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి జేవి మనోహర్ రెడ్డి, ఎన్.యమ్సి ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మహబూబ్ వలి,రాంపల్లె రామిరెడ్డి,జయ ప్రకాష్,అమిదెలా చందు,మద్దిలేటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి జడ్పీటీసీ గీకురు రవీందర్ పరామర్శ.



కరీంనగర్ (జనవాహిణి బ్యూరో.బాబు)చిగురుమామిడి, జనవరి 02, 2024:

బొమ్మనపల్లి గ్రామ రజక సంఘం అధ్యక్షుడు చట్ల కనకరాజు మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో మంగళవారం రోజు జడ్పీటీసీ గీకురు రవీందర్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకుని ధైర్యంగా ఉండాలంటూ గీకురు రవీందర్ సూచించారు. మృతురాలికి నివాళులర్పించి

కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.వీరివెంట డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, వార్డు సభ్యులు గంప తిరుపతి, మేడుదుల కొమురయ్య, బిసీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి మామిడి చంద్రమౌళి, నాయకులు కానుగంటి సత్యనారాయణ రెడ్డి, చట్ల మొగిళి, లక్ష్మయ్య, దుడ్డెల చొక్కయ్య తదితరులున్నారు.

## కాటిపల్లి వెంకట రమణరెడ్డిని సన్మానించిన బిజేపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



కామారెడ్డి జనవరి 02 జనవాహిణిఅయ్యోధ్య శ్రీ రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న అయ్యోధ్య తో పాటు దేశ వ్యాప్తంగా జరిగే ఉత్సవాలపై ఢిల్లీలో నేడు జరిగిన సమావేశంలో పాల్గొ న్న కామారెడ్డి శాసన సభ్యులు, రాష్ట్ర కన్వీనర్ కాటిపల్లి వెంకట రమణారెడ్డి, నిజామాబాద్ శాసన సభ్యులు కో కన్వీనర్ దన్ పాల్ సూర్యనారాయణ గుప్త, మరియు శ్రీ రాములు యాదవ్ సమావేశం అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఇద్దరు ముఖ్యమంత్రులను వొడించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ సంస్థాగత ఇంఛార్జి బి ఎల్ సంతోష్ జి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్ చుగ్ మరియు అన్ని రాష్ట్రాల కన్వీనర్ లు, కో కన్వీనర్ లు పాల్గొన్నారు.

## అహ్మద్ కళాశాలలో ఆకట్టుకున్న రంగవల్లి




కామారెడ్డి జనవరి 02 జనవాహిణి బిక్నూర్ మండల కేంద్రంలోని అహమ్మద్ బి. ఎడ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ. పి. సి -3 ప్రాజెక్ట్ లొ భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది ప్రస్తుతం సమాజంలో ఉన్న స్థితిగతులు, సామాజిక అంశాలు, ప్రతిబింబించేలా ముగ్గులు వేసిన వారికి బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బృందము విద్యార్థులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు ఛాత్రోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## మద్యం దుకాణంలో చోరీ 98000 వేయిల నగదు మయం



పెద్దపల్లి: రామగిరి (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ )రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలోని శ్రీమహాలక్ష్మి మద్యం షాపులో సోమవారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో దొంగతనం జరిగింది షాపు యజమాని చెప్పిన వివరాల ప్రకారం మద్యం షాప్ క్యాష్ కౌంటర్ గ పనిచేసే వెంకటేశం సోమవారం రాత్రి 10:05 గంటలకు షాప్ మూసివేసి ఇంటికి వెళ్లాడు వెంకటేష్ మంగళవారం ఉదయం 10: 00గంటలకు షాపు ఓపెన్ చేయడానికి షాపు వద్దకు వచ్చి చూడగానే శేటర్ తాళం పగలగొట్టి ఉంది అనీ మద్యం షాప్ యజమానికి రజనీకాంత్ కి ఫోన్ చేసి చెప్పాడు రజనీకాంత్ షాప్ దగ్గరికి వచ్చి షాపులోపలికి వెళ్లి క్యాష్ కౌంటర్ చూడగానే అందులో డబ్బులు లేవు కౌంటర్ లో 98000 రు, దొంగతనం జరిగింది అని మద్యం షాపు యజమాని రజినీకాంత్ వివరించారు పోలీసు స్టేషనలో ఫిర్యాదు చేశాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు సిసి. ఫుటేజ్ ను పరిశీలిస్తూ పోలీసులు దొంగల కోసం గాలింపు చేపట్టారు త్వరలోనే దొంగలను పట్టు కుంటాము అని ఎస్ఐ తెలిపార్లు




## ఈవీ రంగంలో అద్భుతం..

### 1000 కిమీ రేంజ్ అందించే బ్యాటరీ

ప్రపంచ ఆటోమొబైల్ మార్కెట్ రోజు రోజుకు ఎలక్ట్రిక్ వాహన రంగం వైపు వేగంగా అడుగులు వేస్తున్న తరుణంలో కొత్త ఉత్పత్తులు పుట్టుకొస్తున్నాయి. ఇందులో భాగంగానే చైనా కంపెనీ 'నియో' ..అద్భుతమైన రేంజ్ (సింగిల్ ఛార్జ్ 1000 కిమీ) అందించడానికి అనుగుణంగా ఉండే ఓ బ్యాటరీని తయారు చేసింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.మార్కెట్లో పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించడానికి.. ఎలక్ట్రిక్ కార్ల వినియోగాన్ని పెంచడానికి చాలా దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ కారణంగానే చాలా సంస్థలు తమ ఉత్పత్తులను ఈవీలుగా మార్చే




ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పుడు చైనా కంపెనీ పరిచయం చేసిన బ్యాటరీ టెస్లాకు గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

## వోడాఫోన్ ఐడియాలో వాటాను కొనుగోలు చేయనున్న ఎలాన్ మస్క్?



2024 కొత్త సంవత్సరం మొదటి రోజున వోడాఫోన్ ఐడియా లిమిటెడ్ షేర్స్ స్టాక్‌లలో భారీ పెరుగుదల కనిపించింది. అయితే ఈ పెరుగుదలకు ఓ కారణం ఉందని సోషల్ మీడియాలో ఓ వార్త హల్‌చల్ చేస్తుంది.అది ఏంటంటే వోడాఫోన్‌లో కొంత వాటాను బిలియనీర్ ఎలాన్ మస్క్(%జుశ్రీశీఅ వీబంఎ%) కొనుగోలు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతను తన శాటిలైట్ ఇంటర్నెట్ కంపెనీ అయిన స్టార్‌లింక్ కోసం తీసుకోనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

అంతేకాదు వోడాఫోన్ ఐడియాలో 33% వాటాను ఎలాన్ మస్క్ తీసుకోనున్నట్లు పుకార్లు వచ్చాయి. దీంతో వోడాఫోన్ ఐడియా లిమిటెడ్ స్టాక్ కొత్త సంవత్సరం మొదటి రోజున 52 వారాల గరిష్ట స్థాయి రూ.18.42కి చేరుకుంది. అయితే ఈ పరిణామంపై సెబీ భారతదేశపు మూడవ అతిపెద్ద టెలికాం సర్వీస్ ప్రొవైడర్ అయిన వోడాఫోన్‌ను వివరణ కోరింది. దీనిపై స్పందించిన వోడాఫోన్ అటువంటి చర్చలు ప్రస్తుతానికి లేవని తెలిపింది. ప్రస్తుతం వస్తున్న వార్తల్లో నిజం కాదని స్పష్టం చేసింది. అయితే %ఎశీఝటశీఅవ ×సమ% స్పష్టం చేసిన తర్వాత కంపెనీ షేర్లు ఐదు శాతం తగ్గి జనవరి 2న మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు రూ.16.20 ట్రేడ్ అయ్యాయి.రెండు సెషన్లలో ఈ స్టాక్ భారీ డెలివరీ ఆధారిత కొనుగోళ్లను చవిచూసింది. ఈ నేపథ్యంలో గత రెండు ట్రేడింగ్ రోజుల్లో ఈ షేర్ 28.3% జంప్ అయ్యింది. డిసెంబరు 28న రూ.13.25 నుంచి జనవరి 1న రూ.17కి పెరగడం విశేషం. సోమవారం ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.18.42కి చేరింది. ఈ క్రమంలో ఇది రూ.3,095.6 కోట్ల ట్రేడెడ్ విలువతో %చీూజు%లో టాప్ ట్రేడెడ్ స్టాక్‌గా నిలిచింది. దీంతో బీహెచ్ఈఎల్, యెస్ బ్యాంక్ వంటి దిగ్గజాల కంటే ఇది ముందుకు చేరింది.

## బాదంపప్పుతో పండగ సీజన్‌ను హెల్తీగా మార్చుకోండి..

హైదరాబాద్ : బాదంపప్పులతో మీ పండుగ సీజన్ ను ఆరోగ్యవంతంగా మార్చుకోండి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, మద్రాస్ డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో సుమారు 101 మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారని, మరో 136 మిలియన్ల మంది ప్రజలు ప్రీ-దయాబెటిస్ దశలో ఉన్నారని అంచనా.



ఈ పండుగ సీజన్‌లో మన ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ సీజన్లో తెలివైన ఆహార ఎంపికలు చేసుకోవాలి. ఈ సందర్భంగా ప్రముఖ బాలీవుడ్ నటి, సెలబ్రిటీ సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ%%ా% పండుగ సీజన్ లో స్వీట్లు, నాకు ఇష్టమైన ఆహారాన్ని తినడానికి ఇష్టపడతాను. కానీ ఆరోగ్యకరమైన ట్విస్ట్‌ను జోడించడానికి, బాదం తన మొదటి ఎంపిక అన్నారు. ఫిట్‌నెస్ అండ్ సెలబ్రిటీ ఇన్‌స్ట్రక్టర్, యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ.. పండుగ సీజన్ లో తమకు ఇష్టమైన స్వీట్‌లు, ఆహారాలను తీసుకోవచ్చు కానీ మితంగా తినాలన్నారు. ఏదో ఒక రకమైన వ్యాయామంతో తీసుకున్న కేలరీలు కరిగించాలన్నారు.

ఢిల్లీ మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ మాట్లాడుతూ%%ా% మనం తినే ఆహారంలో బాదం వంటి వస్తువులను చేర్చడం వల్ల మొత్తం ఆరోగ్యం మెరుగు పడటానికి తోడ్పడుతుందన్నారు. ఆహారం నుండి శక్తిని విడుదల చేయడంలో ఇవి గుర్తింపు పొందిన పోషకాలన్నారు. న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్, షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ%%ా% ఈ పండుగ సీజన్‌లో మీకు ఇష్టమైన వంటకాలను ఆస్వాదించండి, మీ ఆహారంలో బాదంపప్పును చేర్చుకోవడం మర్చిపోవద్దని అన్నారు.

ఇంటిగ్రేటివ్ న్యూట్రిషనిస్ట్ అండ్ హెల్త్ కోచ్, రోహిణి పాటిల్ మాట్లాడుతూ%%ా%బాదంపప్పు ను రోజువారీ తీసుకోవడం వల్ల రుతుక్రమం ఆగిపోయిన మహిళల్లో ముడతల తీవ్రతను తగ్గించడంలో కూడా దోహదపడుతుందన్నారు. ప్రఖ్యాత కన్నడ నటి, ప్రణీత సుభాష్ మాట్లాడుతూ%%ా% బాదంపప్పు తినడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఎందుకంటే అవి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయన్నారు. ప్రఖ్యాత భారతీయ చలనచిత్ర అండ్ టెలివిజన్ నటి, వాణి భోజన్ మాట్లాడుతూ%%ా% శరీరానికి అవసరమైన పోషకాహారంలో కొంత భాగాన్ని పొందేలా బాదం చేస్తుందన్నారు. మీ ఆరోగ్యంపై ఎక్కువగా రాజీ పడకుండా పండుగ సీజన్‌లో గొప్ప ఆహారాన్ని ఆస్వాదించవచ్చని నిర్ధారిస్తుందన్నారు.



## బిగ్‌బాష్ లీగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన క్రిస్ లీన్


బిగ్ బాష్ లీగ్‌లో ఆస్ట్రేలియా తుఫాన్ బ్యాట్స్‌మెన్ క్రిస్ లీన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అది కూడా భారీ సిక్స్‌లతో కావడం విశేషం. ఈ ఏడాది బిగ్ బాష్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ జట్టు తరపున ఆడుతున్న లీన్.. 18వ మ్యాచ్‌లో తుఫాన్ బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 3వ నంబర్‌లో బ్యాటింగ్ చేసిన క్రిస్ లిన్ 34 బంతుల్లో 4 భారీ సిక్సర్లు, 4 ఫోర్లతో 56 పరుగులు చేశాడు. ఈసారి నాలుగు సిక్సర్లు కొట్టి బీబీఎల్‌లో కొత్త చరిత్ర సృష్టించాడు. అవును, బిగ్ బాష్ లీగ్ చరిత్రలో 200 సిక్సర్లు బాదిన తొలి బ్యాట్స్‌మెన్ క్రిస్ లీన్. %దీదీూ%లో మొత్తం 115 ఇన్నింగ్స్‌లు ఆడిన లీన్, మొత్తం 204 సిక్సర్లు కొట్టాడు. 292 ఫోర్లు కూడా కొట్టాడు. అంతే కాకుండా బిగ్ బాష్ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ జాబితాలో కూడా అతను అగ్రస్థానంలో ఉన్నాడు. క్రిస్ లీన్ మొత్తం 115 ఇన్నింగ్స్‌లు ఆడి ఒక సెంచరీ, 29 అర్ధసెంచరీలతో 3611 పరుగులు చేశాడు. బిగ్ బాష్ లీగ్‌లో సిక్స్ కింగ్, టాప్ రన్ లీడర్‌గా ఉన్నప్పటికీ, క్రిస్ లీన్ ఈ ఏడాది ఐపీఎల్‌కు ఎంపిక కాలేదు. ఈ ఐపీఎల్ వేలంలో రూ. 1.5 కోట్లు. అసలు ధరతో కనిపించిన లీన్ కొనుగోలుపై ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి చూపలేదు. అయితే, సబ్‌స్టిట్యూట్ ప్లేయర్‌గా ఐపీఎల్‌లోకి అడుగుపెడతాడో లేదో చూడాలి.

## బిగ్ బాష్ లీగ్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న నిఖిల్ చౌదరి




ఈ ప్లేయర్ పుట్టింది ఇండియాలో.. కానీ అదరగొడుతున్నది ఆస్ట్రేలియాలో.. అవునండీ.! మీరు విన్నది నిజమే. ఓ భారత ప్లేయర్ ఆస్ట్రేలియాలోని బిగ్ బ్యాష్ లీగ్‌లో చెలరేగిపోయి ఆడుతున్నాడు. ఐపీఎల్ వద్దంటే.. బీబీఎల్ రారమ్మంది.. హెూబర్ట్ హ్రరికేన్స్ జట్టు తరపున ఈ సీజన్‌తో బరిలోకి దిగాడు. ఆ ప్లేయర్ మరెవరో కాదు.. పంజాబీ ప్లేయర్ నిఖిల్ చౌదరి. పంజాబ్‌కు చెందిన 27 ఏళ్ల ఆల్ రౌండర్ నిఖిల్ చౌదరి, హెూబర్ట్ హ్రరికేన్స్ తరపున తన అద్భుతమైన ప్రదర్శనలతో బిగ్ బాష్ లీగ్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. ఆసీస్ దిగ్గజం బ్రెట్ లీ మాదిరిగా ఫాస్ట్ బౌలర్ అవ్వాలనే కోరికతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన నిఖిల్ చౌదరి.. తన ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని డైనమిక్ ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. ఇటీవల సిడ్నీ థండర్స్‌తో జరిగిన %దీదీూ% మ్యాచ్‌లో, చౌదరి లీగ్‌లో తన మొట్టమొదటి వికెట్‌ను పడగొట్టడమే కాకుండా.. శిఖర్ ధావన్ సిగ్నేచర్ స్టైల్‌ను కూడా రీ-క్రియేట్ చేశాడు. భారత్ తరపున %ఖ%-19 క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు నిఖిల్ చౌదరి. అతడు మెల్‌బోర్న్ స్టార్స్‌పై కేవలం 16 బంతుల్లోనే 32 పరుగులు చేసి హరీస్ రౌఫ్ లాంటి ఫాస్ట్ బౌలర్‌కు చుక్కలు చూపించాడు. కుటుంబసభ్యులతో సెలవులకు ఆస్ట్రేలియా వచ్చిన నిఖిల్ చౌదరికి.. అనుకోని అదృష్టం తలుపు తట్టింది. స్థానికంగా కొరియర్ బాయ్‌గా విధులు నిర్వర్తిస్తూ.. నార్తర్న్ సబర్బ్స్ కోసం క్లబ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. అతడి ప్రతిభ మాజీ ఆస్ట్రేలియన్ క్రికెటర్ జేమ్స్ హెూప్స్ దృష్టిలో పడింది. తద్వారా హెూబర్ట్ హరికేన్స్‌లో బీబీఎల్ కాంట్రాక్ట్ దక్కింది. హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్ వంటి దిగ్గజాలతో కలిసి పంజాబ్ జట్టులో ఆడి.. క్రికెట్‌లో మెలుకువలు నేర్చుకున్నాడు నిఖిల్ చౌదరి. అతడు ఐపీఎల్‌లో స్థానం దక్కించుకోలేకపోయినా.. బీబీఎల్‌లో మాత్రం హెూబర్ట్ హరికేన్స్ జట్టుకు కీలక జట్టు సభ్యుడిగా మారాడు.

## త్వరలోనే తిరిగి మైదానంలోకి హార్దిక్ పాండ్యా



తన అభిమానులకు అదిరిపోయే శుభవార్త అందించాడు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా! తన గాయంపై అప్‌డేట్ అందిస్తూ వీడియోతో ముందుకు వచ్చాడు.
రోజురోజుకీ పురోగతి సాధిస్తున్నానని.. త్వరలోనే తిరిగి మైదానంలో అడుగుపెడతాననే సంకేతాలు ఇచ్చాడు. కాగా వన్డే వరల్డ్‌కప్-2023లో భాగంగా బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా హార్దిక్ పాండ్యా గాయపడిన విషయం తెలిసిందే. పుణె వేదికగా జరిగిన నాటి మ్యాచ్‌లో తన బౌలింగ్‌లో బ్యాటర్ ఇచ్చిన క్యాచ్‌ను అందుకునే క్రమంలో పట్టుతప్పి పడిపోయిన పాండ్యా కాలు మెలిక పడింది. ఈ నేపథ్యంలో అతడి చీలమండకు గాయం కాగా.. ఈ ఐసీసీ టోర్నీ మొత్తానికి అతడు దూరమయ్యాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికాతో పరిమిత ఓవర్ల సిరీస్ నాటికి పాండ్యా అందుబాటులోకి వస్తాదని భావించగా.. గాయం తీవ్రత దృష్ట్యా అతడు ఆటకు దూరంగానే ఉండిపోయాడు. అయితే, జనవరిలో అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్ సమయానికైనా హార్దిక్ మైదానంలో దిగుతాడనుకుంటే.. అతడు ఇంకా కోలుకోలేదనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మంగళవారం జిమ్ వీడియో షేర్ చేసిన పాండ్యా.. ఫిట్‌నెస్‌పరంగా రోజురోజుకీ మెరుగవుతున్నట్లు తెలిపాడు. త్వరలోనే రీఎంట్రీ ఇస్తానని వెల్లడించాడు. ఈ దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2024





# ఏడేళ్ల జర్నీలో అన్నీ విజయాలే

సినీ ప్రవేశం ఆనందంగా ఉందన్న రష్మిక పాత్ర ఏదైనా..పరకాయ ప్రవేశం చేయడం..పక్కింటి అమ్మాయిలా మెప్పించడం ఆమె నైజం.
అందుకే అతి తక్కువ సమయంలో నేషనల్ క్రష్‌గా అందరి మదిలో నిలిచిపోయింది రష్మిక మందన్నా. కన్నడ 'కిరాక్ పార్టీ'తో హీరోయిన్ గా కెరీర్ మొదలుపెట్టిన రష్మిక 'ఛలో' సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగింట అతి తక్కువ సమయంలో స్టార్ హీరోల సరసన అవకాశాలు దక్కించుకుంది. చక్కని విజయాలు అందుకుంది. 'పుష్ప' చిత్రం సక్సెస్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది.
ప్రస్తుతం తెలుగులో అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఉంది. ఇటీవల 'యానిమాల్'తో బాక్సాఫీసు వద్ద భారీ విజయాన్ని అందుకుంది. రష్మిక సినీరంగంలోకి అడుగుపెట్టి ఏడేళ్లను విజయవంతంగా పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా తన సంతోషాన్ని అభిమానులతో పంచుకుంది. 'నా ఈ సినీప్రయాణంలో కొన్నిసార్లు వెనక్కితిరిగి చూసుకుంటే.. ఇదంతా ఎలా, ఎప్పుడు, ఎందుకు జరిగిందనిపిస్తోంది. సినిమా రంగంలోకి రావడం ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ జీవితం కోసమే ఎన్నో కలలు కన్నాను. మంచి జీవితం కోసం పరుగులు తీస్తూనే ఉన్నాను. కానీ, సరైన వ్యక్తులు తోడుగా ఉండటం వల్ల ఆలోచించి అడుగులు వేయగలుగు తున్నాను. కలలు కంటూ పెరిగిన నేను సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నాను. ఇలా లిటిల్ గర్ల్ తన కలల కోసం ఎదిగింది' అంటూ ఇనస్టాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం 'పుష్ప2', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'ఛావా', 'రెయిన్‌బో' చిత్రాల్లో నటిస్తోంది రష్మిక.



# సెగ పుట్టిస్తున్న అందాల అరియానా!

అందాలు ఆరబోస్తేనే..సినిమాకు అందం..అవకాశాలు సొంతం..చాలామంది ఇదే సూత్రాన్ని పాటించి సినీ పరిశ్రమలో అడుగుపెట్టి సక్సెస్ అవుతుంటారు. వివాదస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పక్కన ఏ అమ్మాయి కనిపించినా పాపురల్ కావడం మాత్రం ఖాయం. అలా పాపులర్ అయిన అమ్మాయిలో అరియానా గ్లోరి ఒకరు. యూట్యూబ్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె ఆర్‌జీవీని హాట్‌హాట్‌గా ఇంటర్వ్యూ చేసి మరింత పాపులారిటీ తెచ్చుకుంది. ఆ క్రేజ్‌తో బిగ్ బాస్‌లో ఛాన్స్ కొట్టేసి ఇంకాస్త జనాల్లో గుర్తింపు పొందింది. అంతే కాదు సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసే హాట్ హాట్ ఫొటోలు కూడా యూతలో క్రేజ్ తీసుకొచ్చాయి. ఈ మధ్యన బీచ్‌లో బికినీ ధరించి పెట్టిన ఫొటోలు ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. తాజాగా మరోసారి విజృంభించి అందాలు ఆరబోసింది అరియానా. తాజాగా పోస్ట్ చేసిన ఫొటోలతో సోషల్ మీడియాలో రచ్చరచ్చ చేస్తుంది. ఇదంతా సినిమాల్లో అవకాశాల కోసమే అని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే విమర్శలు ఎన్ని వచ్చినా అరియానా మాత్రం తగ్గట్లేదు. రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచుతుంది.. వెండితెరపై రాణించాలనే కోరికతో తరచూ అందాల ఆరబోతతో యువతకు నిద్ర లేకుండా చేస్తోంది. తన సొగసుతో మేకర్స్ చూపు తనవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఎంజాయ్ చేస్తున్న ఈ అమ్మడు ఓ స్విమ్మింగ్‌పూల్ పక్కన టూ పీస్ డ్రెస్‌తో కెమెరాకు ఫోజ్ ఇచ్చింది. అందాలను చూపిస్తూ అందాల ఆరబోతలో తగ్గేదేలే అంటూ హాట్‌హాట్‌గా ఉన్న ఆ ఫొటోలను ఇనస్టాలో షేర్ చేసింది. ఆ ఫొటోలు చూసిన యువత ఫిదా అవుతున్నారు. ఈ హాట్ గర్ల్ అరియానా ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# కెప్టెన్ మిల్లర్‌గా వస్తోన్న ధనుష్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ కెప్టెన్ మిల్లర్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో ధనుష్ టైటిల్ రోల్ పోషిస్తుండగా.. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కెప్టెన్ మిల్లర్ ఫస్ట్ సింగిల్ కిల్లర్ కిల్లర్ నెట్టింటిని షేక్ చేస్తోంది. ధనుష్ కెప్టెన్ మిల్లర్‌గా ఎర్రటి స్కార్ఫ్ కట్టుకొని చేతిలో తుపాకీతో అగ్రెసివ్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా కెప్టెన్ మిల్లర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ అప్‌డేట్ అందించింది ధనుష్ అండ్ టీం. ఈ సీజన్ బిగ్గెస్ట్ ఈవెంట్.. కెప్టెన్ మిల్లర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో రేపు సాయంత్రం 6 గంటల నుంచి షురూ కానుంది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ.. వీడియో రిలీజ్ చేశారు మేకర్స్. ఇప్పుడీ వీడియో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. యాక్టింగ్ మాన్‌స్టర్ ధనుష్.. కెప్టెన్ మిల్లర్ ్ఃనీనీట ఃజీబిర (రక్తపాతం) అన్ ది వే అంటూ ఇప్పటికే నెట్టింట క్యూరి యాసిటీ పెంచేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ధనుష్ కామ్రేడ్ అవతార్‌లో సమరానికి అందరినీ మేల్కొలుపుతున్నట్టుగా ఉన్న కెప్టెన్ మిల్లర్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్ఆర్ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.
విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కెప్టెన్ మిల్లర్ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది. పొంగళ్ కానుకగా జనవరి 2024లో రిలీజ్ కానుంది.

# జపాన్ భూకంపం కలచివేసింది

## అక్కడ దేవర షూట్ పూర్తి చేసుకున్న ఎన్టీఆర్




జపాన్‌లో సంభవించిన వరుస భూకంపాల ఘటనపై యంగ్ టైగర్ ఎన్టీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్త ఏడాదికి ప్రజలందరూ స్వాగతం పలుకుతున్న వేళ జపాన్ ప్రజలు గుండెల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. జపాన్‌లో షూటింగ్ ముగించుకొని సోమవారం రాత్రి తారక్ హైదరాబాద్ చేరుకున్నారు. వారం రోజులపాటు అక్కడ 'దేవర' చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ సినిమా చిత్రీకరించిన ప్రాంతంలో భూకంపం రావడం తన హృదయాన్ని కలచివేసిందని.. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు త్వరగా కోలుకోవాలని తారక్ ట్వీట్ చేశారు. "జపాన్ నుంచి ఇవాళే ఇంటికి వచ్చాను. అక్కడ భూకంపం గురించి తెలిసి షాక్ అయ్యాను. గత వారం అంతా అక్కడే ఉన్నాను. భూకంపం బారిన పడిన ప్రజల గురించి తలచుకుంటే గుండె తరుక్కుపోతోంది. వాళ్ళు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. జపాన్ ప్రజలందరూ ధైర్యంగా ఉండండి' అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. సోమవారం జపానలో దాదాపు 21 సార్లు భూమి కంపించడంతో పశ్చిమ ప్రాంతం అస్తవ్యస్తం అయింది. ఆరుగురు మృతి చెందగా.. పలువురు గాయపడినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తారక్ దేవర చిత్రంతో బిజీగా ఉన్నారు. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది.

# చెట్టాపట్టాలేసుకుంటున్న సిద్ధార్థ్, అదితి రావు

## వెకేషన్ ట్రిప్ ఫోటోలతో నెట్టింట చర్చ

సిద్దార్థ్, అదితి రావు హైదరి మధ్య కుచ్ కుచ్ హోతా హై అని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. వీరిద్దరూ కలిసి అజయ్ భూపతి దర్శకత్వంలో 'మహా సముద్రం' చిత్రంలో నటించారు. అప్పుడే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందని ప్రచారం నడుస్తోంది. ఓ సందర్భంలో అలాంటిది ఏమీ లేదంటూ సెలవిచ్చారు. కానీ తరచూ పార్టీలకు, షికార్లకు వెళ్తూనే కనిపించారు. హిట్ పాటలకు రీల్స్ కూడా చేశారు. ఇద్దరూ కలిసి ఎన్నోసార్లు కెమెరాకు చిక్కారు. తాజాగా మరోసారి ఈ జంట వార్తల్లో నిలిచారు. తాజాగా అదితీరావు హైదరీ సిద్దార్థ్‌తో ఉన్న ఫొటోను షేర్ చేసి 'హ్యాపీ బ్లెస్డ్ గ్రేట్‌ఫుల్' అని పోస్ట్ చేసింది. 'మ్యాజిక్ చేయాలంటే.. ఆనందం, ప్రేమ, నవ్వులు, ఇంద్రదనస్సు..ఉండాలి. ఇవన్నీ నీతోనే సాధ్యం అనే అర్థం వచ్చేలా ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనిని చూసిన నెటిజన్లు ఇద్దరి మధ్య ఉన్న లవ్‌స్టోరీని అఫీషియల్‌గా చెప్పారనే ఊహాల్లో ఉన్నారు. ఇంతకీ సిద్దార్థ్, అదితీల మధ్యనున్న ప్రేమకు ఇది అఫీషియల్ అనౌన్స్ మెంట్ అనుకోవచ్చా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో సిద్దార్థ్‌తో డేటింగ్‌పై ప్రశ్న ఎదురైంది. దీనిపై ఆమె స్పందిస్తూ అలాంటిడి ఏమన్నా ఉంటే నేనే చెప్తానంటూ మాట దాటవేసింది. అయినా నేనేం చెప్పినా చివరకు మీకు నచ్చినట్లుగానే ఊహించుకుంటారుగా అని కౌంటర్ కూడా వేసింది.

బొమ్మరిల్లు హీరోగా తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్రవేసుకున్న సిద్దార్థ్ 2023లో చిన్నా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. సమ్మోహనం, మహాసముద్రం,



వీ సినిమాలతో అందరికీ హాయ్ చెప్పింది అదితీరావ్ హైదరి. ఈ హైదరాబాదీ ముద్దుగుమ్మ సిద్దార్థ్‌తో కలిసి చక్కర్లు కొడుతూ.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తన బాయ్ ఫ్రెండ్ సిద్దార్థ్‌తో కలిసి న్యూ ఇయర్ వెకేషన్ ట్రిప్ వేసింది. ఇంతకీ ఈ ఇద్దరు ఎక్కడికెళ్లారనేది ప్రస్తుతానికి స ౯ స్పెన్స్ లో ఉండగా.. ఈ ఫొటోలు మాత్రం నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. మొత్తానికి ఈ క్రేజీ యాక్టర్లు 2024 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తమ రిలేషన్ షిప్‌ను ఇలా అధికారికంగా ఫైనల్ చేశారంటూ ఇప్పుడు నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్.